
మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## ఆరు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుంది

### పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన అరు గ్యారెంటీల హామీ పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేసి తీరుతుందని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో అదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. బిఆర్ఎస్ రెండు మార్లు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తూ అధికారంలోకి వస్తుందన్నారు. నిరుద్యోగులకు మాత్రం తీరని అన్యాయం చేసిన సర్కారు బిఆర్ఎస్ సర్కారు అన్నారు. బిఆర్ఎస్ సర్కారును ఈ ఎన్నికల్లో ఛీ కొట్టడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు మజార్ మాలిక్,రాషద్, గయాజుద్దీన్, అయుభ్ పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో భక్తుల సందడి

**పాపన్నపేట, అక్టోబరు 29, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడగి మారింది. ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి చేరుకుని మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి కుంకుమార్చన, ఒడి బియ్యం నింపడం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటి చైర్మన్ బాలగౌడ్, ఆలయ ఇఓ మోహన్‌రెడ్డి, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, రవివీర్‌కుమార్, లక్ష్మీనారాయణ, ప్రతాప్‌రెడ్డి, తోట నరసింహులు, వరుణాచారి, రాజు, శ్రీకాంత్, సంతోష్ తదితరులు తగు ఏర్పాటు చేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులతో ఆలయ అర్చకులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీధర్ తదితరులు వేద మంత్రాలు వల్లిస్తూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జగ్గారెడ్డి

## హరీష్‌రావు.. నన్ను ఓడించే దమ్ము ఉందా?

### సంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగ్గారెడ్డి సవాల్

**సంగారెడ్డి మున్సిపాలిటి అక్టోబరు 29, ప్రభాతవార్త:** సంగారెడ్డిలో జగ్గారెడ్డిని ఓడించే దమ్ము ఉందా అంటూ మంత్రి హరీష్‌రావుకు సంగారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగ్గారెడ్డి సవాల్ విసిరారు. ఆదివారం సంగారెడ్డిలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే హాజరయ్యారు. సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి ప్రజలకు పౌరుషం లేదనుకుంటున్నావా, సంగారెడ్డిలో తిరుగుతావా అంటూ ఘటుగా స్పందించారు. హరీష్‌రావు నన్ను ఓడించడానికి కుట్రలు పన్నుతున్నాడని, అవి నెరవేరవని అన్నారు. నా దమ్ము చూపెడతా రా అంటూ సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో కెసిఆర్ క్వార్టర్లు పంపుతాడని, వాటికి మోసపోవద్దని ప్రజలను కోరారు. నెల ఆగితే కాంగ్రెస్ పార్టీ నెలకు రెండువేల ఐదువందలు పంపిణీ చేస్తోందని అన్నారు.

## ప్రజల సంక్షేమంపై ఆలోచన లేని ప్రభుత్వం బిఆర్ఎస్

### హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్



కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రజలకు వివరిస్తున్న పొన్నం ప్రభాకర్‌గౌడ్

**హుస్నాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** ప్రజల సంక్షేమంపై ఆలోచన లేని ప్రభుత్వం బిఆర్ఎస్ అని కరీంనగర్ మాజీ ఎంపి, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్ విమర్శించారు. ఆదివారం హుస్నాబాద్‌లోని కెబి కాలనీలో పార్టీ శ్రేణులతో కలసి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి రూ. 5లక్షలు, గ్యాస్ సిలెండర్‌కు రూ. 500, మహిళలకు ఉచిత బస్ ప్రయాణంలాంటి గ్యారంటీ పథకాలకు వివరించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కట్టిన ఇందిరమ్మ ఇండ్లు తప్పితే పదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ఇండ్లు ఇవ్వడంలో విఫలమయిందన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండే వారికి ప్రమాదం పొంచి ఉందని మున్సిపాలిటీ అధ్వర్యంలో బోర్డులు పెడుతున్నారు తప్పితే వారికి ఇండ్లు ఇవ్వాలని ఆలోచన ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. సిఎం కేసీఆర్ మాట తప్పే వ్యక్తి అని కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసే పార్టీ అన్నారు.హుస్నాబాద్ అసెంబ్లీ బరిలో పోటీ చేస్తున్న తనను హుస్నాబాద్ ప్రజలు బలపరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి,

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

### -కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి చంద్రశేఖర్



దిగ్వాల్ ఎన్నికల సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి చంద్రశేఖర్

**జహీరాబాద్, అక్టోబరు 29,ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని, కేసిఆర్ దొరగడిలో బంధీ అయిన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అసవరం ప్రతి తెలంగాణ బిడ్డపై ఉందని మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ ఆగం చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం వస్తున్నా.. మీ కోసం కార్యక్రమంలో భాగంగా కోహీర్ మండలంలోని దిగ్వాల్, కవేలి, కొత్తూర్(డి), వెంకటాపూర్, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమాన్ని తుంగలో తొక్కిన బిఆర్ఎస్‌కు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే 6 గ్యారంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. అధికారం చేపట్టిన 6 నెలల్లో సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలు అందుబాటులోకి తెస్తామన్నారు. ఇల్లు లేనివారికి ఇంటిస్థలం, 5లక్షల రూపాయలు నిర్మాణానికి, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం ఇస్తామన్నారు. కేసిఆర్ మాయమాటలు నమ్మి మరో మారు మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులకు పార్టీ కండువాలు కప్పి చంద్రశేఖర్ స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంలింగారెడ్డి, ఎంపిపి మాధవి, జడ్పీటిసి రాందాస్, ఎంపిపి ఉపాధ్యక్షులు షాకీర్ అలీ, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శంషురలీ, ఎంసిటిసి,సర్పంచ్‌లు, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

## మల్లికార్జున ఖర్గేకు ఘనస్వాగతం

**అమీన్‌పూర్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు మల్లికార్జున ఖర్గే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సంగారెడ్డి పట్టణం లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయభేరి సభకు ముఖ్య అతిథిగా హాజరైన మల్లికార్జున ఖర్గే. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గం ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ శాలువాతో సన్మానించి స్వాగతం పలకడం జరిగింది.



మల్లికార్జున ఖర్గేను సన్మానిస్తున్న కాట శ్రీనివాస్‌గౌడ్

## కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు

### ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు



ఎన్నికల శంఖరావం సభలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి హరీష్‌రావు

**నర్సాపూర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** యాసంగిలో రైతులకు రైతుబంధు డబ్బులు ఇవ్వ వద్దని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం తగదని రాష్ట్ర వైద్య ఆరోగ్య,ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. ఆదివారం నర్సాపూర్‌లోని చాముండేశ్వరి కళ్యాణ మండపంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల శంఖరావం సమావేశం నిర్వహించగా హరీష్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ వాళ్లు చెప్పేవన్ని అబద్దాలేనని వారి మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ నాయకులవి తిట్లు అయితే సిఎం కెసిఆర్ కిట్లు ఇస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మన కళ్ల మనమే పొడుచుకున్నట్లేనన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు సిఎం కెసిఆర్ ప్రవేశ పెడుతున్నారని గుర్తు చేశారు. కళ్యాణలక్ష్మి షాదీముబారక్, 24 గంటల కరెంటు, రైతుబంధు, బీమా, పింఛన్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని చెప్పారు. అంతేగాకుండా ప్రస్తుత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమానికి ఎన్నికల మెనిఫెస్టో విడుదల చేసిందన్నారు. ఈమేరకు పింఛన్‌లు రూ. 2 వేల నుంచి రూ. 5 వేలు పెంచడం, సౌభాగ్యలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.3 వేల భృతి, రేషన్ దుకాణాల ద్వారా సన్న రకం బియ్యం, రైతుబంధు ఎకరానికి రూ. 10 వేల నుండి రూ.16 వేలకు పెంపు, ఆరోగ్యశ్రీ కింద రూ. 15 లక్షల వరకు ఉచితంగా వైద్యం ఖర్చులు, ఇప్పటి వరకు భూమి ఉన్న రైతులకు మాత్రమే రైతుబీమా వర్తించగా ప్రస్తుతం భూమిలేని పేదలకు కార్మికులకు కెసిఆర్ బీమా కింద రూ. 5 లక్షలు అందించడం జరుగుతుందని తెలిపారు. నర్సాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డిని గెలిపించే బాధ్యత ఎమ్మెల్యే మదన్‌రెడ్డిదేనని పేర్కొంటూ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని మెదక్ ఎంపిని చేసే బాధ్యత తనదేనని మంత్రి హరీష్‌రావు వెల్లడించారు. నర్సాపూర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే, ఎంపి అవకాశాలు దక్కడం నర్సాపూర్ ప్రాంత ప్రజల అదృష్టమని ఈ ప్రాంతం మరింతగా అబివృద్ధి చెందుతుందన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి కలిసి ప్రచారం నిర్వహించడంతో బిఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నా ధీమాను ఆయన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డి విజయానికి కృషి చేస్తానన్నారు.టికెట్టు విషయంలో తమకు ఎటు వంటి అపోహలు లేవని ఇద్దరం కలిసికట్టుగా పనిచేసి నర్సాపూర్ గడ్డపై మళ్లీ గులాబి జెండాను ఎగుర వేస్తామన్నారు.

నర్సాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డి మాట్లాడుతూ తనకు టికెట్టు కేటాయించడంపట్ల ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారం ఎంతో ఉందన్నారు. తనకు టికెట్టు కేటాయించినందుకు సిఎం కెసిఆర్‌కు, మంత్రులు హరీష్‌రావుకు, కెటిఆర్‌కు, ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావుకు గొల్ల కుర్మల సంఘం నాయకులు గొర్రెపిల్లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్సాపూర్ ఎన్నికల ఇంచార్జీ వెంకట్రామ్‌రెడ్డి, రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, జడ్పిటీసిలు పబ్బా మహేశ్‌గుప్త, బాబ్యానాయక్, ఎంపిపిలు కల్లూరి హరికృష్ణ, నర్సింలు, మంజుల, ఎంపిటిసీ సంధ్యారాణి చత్రునాయక్, ఆయా మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, రమణగౌడ్, సారా రామాగౌడ్, గౌరిశంకర్, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్‌లు రాజుయాదవ్, వెంకట్రామ్‌రెడ్డి, నాయకులు ఫైడి శ్రీధర్‌గుప్త, పంబళ్ళ బిక్షపతి, సత్యంగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సూరారం నర్సింలు, కుమ్మరి నాగేశ్, ఆంజనేయులుగౌడ్‌తో పాటు ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మల్లేశంగౌడ్

## కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డిని భారీ మోజారిటీతో గెలిపించాలి

**కొల్చారం, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** నాలుగున్నర సంవత్సరాలుగా నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రజల మధ్య ఉంటూ సేవ చేస్తున్న ఆవుల రాజన్న ప్రజాదరణ చూసి పార్టీ టికెట్ ఇస్తే కావాలని రాజన్నపై దుష్ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కొల్చారం మండల అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్ అన్నారు. ఆదివారం పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ వద్ద విలేకరుల సమావేశంలో మల్లేశంగౌడ్ మాట్లాడారు. మెదక్ విజయభేరి యాత్రకు భారీ జన సమీకరణతో మల్లేశంగౌడ్ తరలి వెళ్లారు. అంతకు ముందు విలేకరుల సమావేశంలో మల్లేశంగౌడ్ మాట్లాడుతూ ప్రజాధరణ ఉన్న నేత ఆవుల రాజిరెడ్డి అని అన్నారు. ఆయన సేవలను పార్టీ గురించి టికెట్ కేటాయిస్తే ఆయనపై కొందరు నేతలు పని కట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా నేతలందరు బేధాభిప్రాయాలను ప్రక్కన పెట్టి కలిసిగట్టుగా ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేద్దామని, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ అభ్యర్థి రాజిరెడ్డిని భారీ మోజారిటీతో గెలిపించుకుందామని మల్లేశంగౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశంగౌడ్, ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్‌రెడ్డి, నర్సాపూర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రియాజ్ అలీ, మాందాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు అంజాగౌడ్, సంగాయిపేట, మాజీ సర్పంచి సర్పంచి బాద్య నాయక్, బీసీ సెల్ మండల నాయకులు ఆగంగౌడ్, రవీందర్‌గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బండి మల్లేశం, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్ అక్రం, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డి, రంగంపేట పీఏసీఎస్ డైరెక్టర్ ప్రవీణ్‌రెడ్డి, నాయకులు మన్నె కిష్టయ్య, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఖేడ్‌లో సిఎం ఆశీర్వాద సభ: ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:** నేడు(సోమవారం) నారాయణఖేడ్‌లో సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభ ఉంటుందని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్టణంలోని రహమన్ ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహించే ప్రజా ఆశీర్వద సభకు నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మధ్యాహ్నం రెండు గంటలకు సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావలని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రుబినా బేగం నజీబ్, వైస్ ఛైర్మన్ పరశురాం, మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్, సర్పంచ్ సంగప్ప, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యం సేట్, వంశీదర్‌రెడ్డి, నర్సింలు, మశ్చేందర్ తదితరులు ఉన్నారు.

## బిసి ముఖ్యమంత్రి నిర్ణయం పట్ల హర్షం



మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి నందీశ్వర్‌గౌడ్


**అమీన్‌పూర్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీకి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి అవుతారని అమిత్‌షా ప్రకటించడం పట్ల బీజేపీ అభ్యర్థి నందీశ్వర్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. అమీన్‌పూర్ పట్టణ బీజేపీ అధ్యక్షులు ఆగారెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు అనిల్ చారిల అధ్యక్షతన అమీన్‌పూర్ మున్సిపాలటీ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నందీశ్వర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన అమిత్‌షా, బీజేపీ జాతీయ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. పటాన్‌చెరు బీజేపీ అభ్యర్థి నందీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ 60 శాతం ఉన్న బీసీలకు కేవలం బీజేపీ వల్లే న్యాయం జరుగుతుందని, కావున బీసీలు అందరూ బీజేపీ పార్టీకి ఓటు వేసి అత్యధిక మోజారిటీతో గెలిపించి బీసీని ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అద్దెల్లి రవీందర్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ బీసీలకు పెద్దపీట వేయడం జరిగిందని, రానున్న ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేసి బీజేపీ అభ్యర్థి నందీశ్వర్‌గౌడ్‌ను భారీ మోజారిటీతో గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు స్వచ్ఛందంగా భారతీయ జనతా పార్టీలో చేరి నందీశ్వర్‌గౌడ్ గెలుపులో భాగస్వాములం అవుతామని మద్ధతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాలు, బీజేపీ కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు వైస్ ఎంపిపి రాజిరెడ్డి పరామర్శ

**రాయపోల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉదయ్‌పూర్ గ్రామంలో మంద పుష్పలత అదేవిధంగా గొల్లపల్లి గ్రామంలో పాపోల్ల సత్యమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైస్‌ఎంపీపీ రాజిరెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించారు. మృతికిగల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వైస్ ఎంపీపీ వెంట ఉదయ్‌పూం గ్రామ ఉప సర్పంచ్ లక్ష్మణ్,బిజెపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నర్సింలు, మాజీ ఉప సర్పంచ్ గోపాల్, తూర్పు వెంకటేష్, రామారావు,నర్సింలు, మహేష్, లింగం కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి, కాంగ్రెస్‌లకు ఓటు వేస్తే తెలంగాణ అంధకారమే

### మున్నూరు కాపు కృతజ్ఞత సభలో మంత్రి గంగుల కమలాకర్



మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

**మెదక్ అర్బన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** రాష్ట్రంలో మున్నూరు కాపు కులాన్ని రాజకీయంగా గుర్తించింది సిఎం కెసిఆరే అని బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.ఆదివారం మెదక్ పట్టణంలోని వెంకటేశ్వర ఫంక్షన్ ప్యాలెస్‌లో మున్నూరు కాపు కృతజ్ఞత సభకు రాజ్యసభ సభ్యులు ఒద్దిరాజు రవిచంద్ర, మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్యలతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని భారీ మోజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. జిల్లా మున్నూరు కాపు సంఘ భవనానికి ఒక ఎకరం స్థలంతో పాటు కోటి రూపాయల నిధులు కేటాయించినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ మున్నూరు కాపులను గుర్తించి వారికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. హైదరాబాద్ నడిబొడ్డులో కోకాపేటలో 5 ఎకరాల స్థలంతో పాటు 5 కోట్ల నిధులు కేటాయించి మున్నూరు కాపుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేస్తే తెలంగాణ అంధకారం అవుతుందన్నారు. సీఎం కేసీఆర్ కృషితో కాళేశ్వరం నిర్మించుకున్నామని, 24 గంటల కరెంటు, పెట్టుబడి సాయంతో భూమికి బరువైన పంటలు పడించుకుంటున్నామన్నారు. రాజ్యసభ సభ్యులు ఒద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ మున్నూరు కాపులంతా భారత రాష్ట్ర సమితి వెంటే ఉన్నారన్నారు. మున్నూరు కాపుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మున్నూరు కాపుల సహకారం మరువలేనిదని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం మెదక్‌ను జిల్లాగా ప్రకటించారన్నారు. రానున్న ఎన్నికల్లో తమకు మద్ధతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, ఉపాధ్యక్షులు బట్టి జగతపి, కల్లూరి హనుమంతరావు, దేమె యాదగిరి, జిల్లా అధ్యక్షులు బట్టి ఉదయ్, మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, కంతారెడ్డి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు డా. శివ దయాల్, ఎంపీపీలు సబిత, సిద్ధిరాములు, కౌన్సిలర్లు నిర్మల, చందన తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పన్యాల రాజేశ్వర్‌రెడ్డి

### నేటీ నుంచి జిల్లా కేంద్రంలో

## రాష్ట్రస్థాయి యోగా పోటీలు

### ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి పన్యాల రామేశ్వర్‌రెడ్డి

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా స్కూల్ గేమ్స్ అధ ర్యంలో ఈనెల 30 నుంచి రాష్ట్రస్థాయి యోగా పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి పన్యాల రామేశ్వర్‌రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని టీచర్స్ భవన్‌లో అదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. జిల్లా కేం ద్రంలోని విపంచి కళానిలయం, టీచర్స్ భవన్‌లో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి యోగ విద్యార్థి క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. పోటీలు అండర్-14, అండర్-17 యేండ్ల బాల, బాలికకలకు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈనెల 30 నుంచి నవంబర్ 1 వరకు పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నార. ఉమ్మడి పది జిల్లాల నుంచి 300 మంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు. పోటీల్లో 40 మంది శిక్షకులు, మేనేజర్లు, న్యాయ నిర్ణేతలు, వ్యాయామ ఉపాధ్యాయులు, వాలంటీర్స్ పాల్గొంటారని వివరించారు. యోగ క్రీడ పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. 1న జరిగే ముగింపు ఉత్సవంలో విజేతలకు మెడల్స్ ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. పోటీలో విజేతలను జాతీయస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. సమావేశంలో అర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులు, జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తోట అశోక్, నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌పిసి జిల్లా కో-అర్డినేటర్ అస లక్ష్మణ్, వ్యాయామ ఉపాధ్యాయులు సతీష్, శ్రీనివాసులు, ఉప్పలయ్య, వెంకటస్వామి, హరికిషన్, రాజమౌళి, నవీన్, శుభాకర్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, సురేష్, బాబు పాల్గొన్నారు.

## ఈటెలపై ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**గజ్వేల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** హుజూరాబాద్‌కు చెందిన తిప్పరం సంపత్ దళిత ముసుగులో ఈటెల రాజేందర్‌పై తప్పుడు ప్రచారాలు చేస్తూ.. చిల్లర రాజకీయాలకు పాల్పడుతూ గజ్వేల్‌కు వచ్చి ఈటెల బాధిత సంఘం అని విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం సిగ్గుమాలిన చర్య అని బిజెపి నాయకులు బండారు మహేష్ మండిపడ్డారు. అదివారం అయన విలేకరులతో మాట్లాడారు. సంపత్ అనే వ్యక్తి ఈటెల దళిత బాధిత సంఘం అని తీసేసి దళిత ముసుగులో తప్పుడు అరోపణలు చేయడం సరికాదన్నారు. ఈటెల రాజేందర్‌ను విమర్శించే కనీస అర్హత లేదన్నారు. ఈటెల రాజేందర్‌పై ఎలాంటి ఆరోపణలు చేసిన ప్రజలు నమ్మె పరిస్థితుల్లో లేరన్నారు. మరో సారి ఈటెల రాజేందర్‌ను విమర్శించిన తప్పుడు అరోపణలు చేసిన చూస్తూ ఉరుకోమన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు మధుసూదన్, జనార్ధన్, పెండ్యాల శ్రీనివాస్, పంజాల వెంకటేష్‌గౌడ్, మైస విజయ్, అశోక్, అనంద సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవ రత్న అవార్డు అందుకున్న స్వామిగౌడ్



అవార్డు అందుకుంటున్న పచ్చిమడ్ల స్వామిగౌడ్

**కొమురవెల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** సాహిత్య అకాడమీ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ ప్రెసిడెంట్ నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా పచ్చిమడ్ల సా వ్యమిగౌడ్ జాతీయ సేవారత్న అవార్డును అదివారం అందుకున్నారు. ఈనెల 15న ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డు అందుకోవాల్సి ఉండగా ఢిల్లీకి వెళ్లలేకపోవడంతో హైదారాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అవార్డును అందుకున్నారు. సర్పంచ్‌గా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుండడంతో గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ అవార్డుకు ఎంపిక చేసిన అవార్డు అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో సంపత్, కుడికాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మీ గ్రామ బిడ్డను ఆశీర్వదించండి

### -ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి

**వెల్దుర్తి, అక్టోబర్29 ప్రభాతవార్త:** మీ గ్రామ బిడ్డను ఆశీర్వదించండి అంటూ కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి ఆదివారం సొంత ఊరు మూసాయిపేటలోని ఆంజనేయ స్వామి, విఠశ్వేర ఆలయం, సాయిబాబా ఆలయాల్లో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ మీ గ్రామ బిడ్డనైన నాకు అన్ని సమస్యలు తెలుసని, ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే సమస్యలను పరిష్కరిస్తానని, అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. ఇంటింటా తిరుగుతూ సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఉప సర్పంచి శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి

